వాయిస్ టుడే

Special

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

సోమవారం, అక్టోబరు 13, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD




# రాష్ట్రంలో మున్నూరుకాపులపై సామాజిక దాడి

## తెలంగాణ మున్నూరుకావు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్



**హైదరాబాద్, సోమాజిగూడ (వాయిస్‌టుడే) :** రాష్ట్రంలో మున్నూరుకాపులపై సామాజిక దాడి జరుగుతోందని తెలంగాణ మున్నూరుకావు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మున్నూరుకావు పటేల్ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీలలో అత్యధిక జనాభాగా కలిగిన మున్నూరుకాపులు 80 శాతం వ్యవసాయంపై ఉదారపడి జీవిస్తున్నారని, వారికి కనీసం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రభుత్వం అములు చేయకపోవడం బాధాకరమన్నారు. మున్నూరుకాపు యువతను చైతన్యవంతులను చేసేందుకు పటేల్ యూత్ ఫోర్స్ ను స్థాపించామని, వారికి ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సైతం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మున్నూరుకాపులపై కావాలనే వివక్ష పూరిత వైఖరిని అవలంబిస్తున్నారని,కొంత మంది వ్యక్తులు కావాలనే దుష్ప్రచారం చేస్తు బీసీ ల నుండి దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు కానీ మున్నూరు కాపులు వ్యవసాయం వృత్తి గా అన్ని సామాజిక వర్గాలతో కలిసి జీవనం సాగిస్తున్నారు. మూన్నూరు కాపు లు నిజాం కాలం నుంచి వెనుక బడిన తరగతులలోనే ఉన్నారు,ఎన్ని అణచివేతలకు పాల్పడినా మున్నూరుకావులు పోరాడి హక్కులను సాదించుకుంటారన్నారు.

మున్నూరుకాపు పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రాంప్రసాద్ పటేల్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు లేని కేబినేట్ లేదన్నారు. చరిత్రలోనే మొదటి సారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వలేదన్నారు. మున్నూరుకాపులను రేవంత్ రెడ్డి చిన్న చూపు చూస్తున్నాడని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా సరైన ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో బాలబాలికల హాస్టల్ కోసం రెండెకరాల స్థలం కేటాయిస్తామన్నారని హామీ ఇచ్చి 22 నెలల గడుస్తున్నా ఇంత వరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం అగ్రవర్ణాలకు పెద్ద పీట వేస్తూ బీసీ వర్గాలను విస్మదిస్తుందన్నారు. జనాభాలో ఐదారు శాతం ఉన్న వారికే మంత్రులుగా, కార్పొరేషన్ల చైర్మన్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. 80 వాతం వ్యసాయంపై ఆధారపడి జీవిస్తున్న మున్నూరుకాపులు ప్రభుత్వ సంక్షేమానికి నోచుకోవడం లేదని, కులగణనలో సైతం కేవలం ఐదు శాతం ఉన్నట్లు ప్రకటించారని, అన్ని రకాలుగా మున్నూరుకాపులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం తన వివక్షపూరితమైన వైఖరిని మార్చుకోకుంటే ముఖ్యమంత్రి, మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామ, మండల స్థాయిలో సభలు ఏర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతామన్నారు. బాలబాలికల వసతి గృహం, పటేల్ గెజిట్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడుతామన్నారు. అనంతరం మున్నూరుకాపు పటేల్ విద్యార్థి, యువజన సంఘం జెండా, ఏజెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు పటేల్ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర నాయకులు శ్రీపతి సురేశ్ కుమార్ పటేల్,పటేల్ యూత్ ఫోర్స్ కన్వీనర్ తోట సాయిచరణ్ పటేల్,అన్నం శివ పటేల్, అయిత ప్రశాంత్ పటేల్, మామిడి వినోద్ పటేల్, శ్రీకాంత్ పటేల్, ఆకుల వెంకటేశ్ పటేల్, తోట సాయి పటేల్, సోమశెట్టి రాజేశ్, , తెలంగాణ మున్నూరుకాపుల జర్నలిస్టు పోరం హైదరాబాద్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి. అరుణ్ కుమార్ పటేల్, దాదె వెంకట్ పటేల్ పాల్గొన్నారు.







